
www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 21 నవంబర్ 2023



పేదల భూసమస్యలు పరిష్కరించండి..

డిఆర్‌ఓకు సిపిఎం నేతల వినతి



డిఆర్‌ఓకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

జిల్లాలో ఉన్న పేదల భూసమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఆధ్వర్యంలో నాయకులు డిఆర్‌ఓ పెంచల కిషోర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని పలు మండలాల్లో పేదలు సాగుచేస్తున్న భూములను, పట్టాలు పొందిన వారి నుండి పరిశ్రమ అధిపతులకు అప్పగించడం అనే సాకుతో స్వాధీనం చేసుకోవడం నుండి కాపాడాలని డిమాండ్ చేశారు. ఓజిలి, చిట్టమూరు, కెవిబిపురం, బిఎన్.కండ్రిగ మండలాలకు చెందిన పలు గ్రామాల నుంచి దళితులు, గిరిజనులు తమ భూములకు హక్కు కల్పించాలని, ఆక్రమణదారుల నుంచి రక్షణ కల్పించాలని అర్జీలు సమర్పించడం జరిగిందన్నారు. ఓజిలి మండలంలో గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు ఇప్పటివరకు సర్వే చేసి పట్టాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, 2 ఎకరాలపైగా భూములు ఉన్నప్పటికీ గిరిజనులకి అందకుండా చేస్తున్నారని ఆరోపించారు. అలాగే మాచవరం గ్రామంలో 25సంవత్సరాల క్రితం ఇచ్చిన పట్టా భూములకు పశువుల మేత భూమిని నుండి దళితులను వెళ్లగొట్టడానికి కుట్ర చేస్తున్నారని అన్నారు. చిట్టమూరు మండలంలో పేరంటాలమెట్ట గ్రామానికి చెందిన దళితులు గిరిజనుల బలహీన వర్గాల భూములను సిజెఎఫ్ఎస్ భూములకు పట్టాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. అలాగే కెవిబి పురంలోని పలు గ్రామాలకు చెందిన ఇళ్లస్థలాల సమస్యలు భూసమస్యలను అధికారుల దష్టికి తీసుకొచ్చారు. బిఎన్ కండ్రిగ మండలంలో నెలవాయి గ్రామంలో హైస్కూల్ స్థలం ఆక్రమణలకు గురైన విషయంగా అధికారులు దష్టికి తీసుకురావడం జరిగిందని, సత్యవేడు మండలం దళితురాలు తమ భర్తను పెత్తందారులు హత్య చేసినప్పటికీ కేసు నమోదు చేయక ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమస్యల మీద ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ మండల స్థాయి అధికారులు పరిష్కరించడం లేదని వాపోయారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్, నాయకులు హేమలత, లక్ష్మి, ధనంజయలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుంటే....

డిసెంబర్ 8న సమ్మెకు సిద్ధం



శ్రీకాళహస్తిలో..

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి: అంగన్వాడీల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలంటూ శ్రీకాళహస్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట సోమవారం సిఐటియు, ఐఎఫ్‌టియూ అనుబంధ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు నిరసన తెలిపారు. నాయకులు గంధం మణి మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామంటూ శాసనమండలిలో ఆశాఖ మంత్రి హామీ ఇచ్చి నాలుగేళ్ల గడిచిపోతున్న కార్యరూపం దాల్చలేదన్నారు. తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యూటీని అమలు చేయలేదని మండిపడ్డారు. మినీ సెంటర్లన్నింటిని మెయిన్ సెంటర్లుగా మార్చాలనీ, అంతవరకు మెయిన్ టీచర్లకు సమానంగా వేతనం ఇవ్వాలని సూచించారు. మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలనీ, రిటైర్మెంట్ బెనిఫిట్‌ను రూ.5లక్షలకు పెంచాలనీ, ఆఖరి వేతనంలో 50శాతం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించుకుంటే డిసెంబర్ 8 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం ఐసిడిఎస్ అధికారికి సమ్మె నోటీసును అందజేశారు. రేవతి, పుష్ప, మునిలక్ష్మీ, రాధ, శారద తదితరులు పాల్గొన్నారు.



పుత్తూరులో...

పుత్తూరు టౌన్: అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లకు కనీస వేతనం ఇవ్వాలని సోమవారం సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ అధ్యక్షకార్యదర్శులు విజయ కుమారి, ముని కుమారి, మోహన్‌లక్ష్మీ, అన్నపూర్ణ, అంబిక, ధనమ్మ, జయంతి, రాధ, పద్మజ పాల్గొన్నారు.



రేణిగుంటలో..

రేణిగుంట: అంగన్వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ యూనియన్ రేణిగుంట ప్రాజెక్టు అధ్యక్షురాలు ధనమ్మ ఆధ్వర్యంలో స్థానిక అంగన్వాడీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 8వ తేదీ సమ్మెకు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సిడిపిఓకు సమ్మె నోటీసును అందజేశారు. పాండురంగమ్మ, భాగ్య, ప్రభావతి, అంబికా, విజయ, రాధా, భారతి పాల్గొన్నారు.



గూడూరులో..

గూడూరు టౌన్: పట్టణంలోని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో గూడూరు రూరల్ ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సిడిపిఓకు సమ్మె నోటీసును అందించారు. సిఐటియు పట్టణాధ్యక్షులు బివి.రమణయ్య, కార్యదర్శి ఎస్.సురేష్, బి. చంద్రయ్య, అంగన్వాడీలు కె. హెబ్సిబి, వాణి, భాగ్యశ్రీ, ఇంద్రావతి, ప్రభావతి పాల్గొన్నారు.

నాయుడుపేట: అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన కోర్కెలు తీర్చాలని నాయుడుపేట ఐసిడిసి కార్యాలయం ముందు అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా చేపట్టారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 8న నిరవధిక సమ్మెకు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని తెలియజేశారు.



నాయుడుపేటలో..

జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో

సత్తా చాటిన తిరుపతి కుర్రాడు



ప్రజాశక్తి - క్యాంపస్: ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు జరిగిన 30వ కష్ణ కైతాన్ ఆల్ ఇండియా జూనియర్ అండర్- 19 ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2003 హర్యానా పంచకులలో మన ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా తిరుపతి వాస్తవ్యుడైన బి.రాహుల్ ద్రావిడ్ తన అద్భుతమైన నైపుణ్యంతో డబుల్స్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి అక్కడి అందరి హదయాలను గెలుచుకున్నాడని, రాబోవు అంతర్జాతీయ పోటీలలోనూ మన దేశానికి పతకాలని సాధించగలడని బ్యాడ్మింటన్ అభిమానులు వెల్లడించారు.

శ్రీవారి భక్తులను మోసం చేసిన వ్యక్తి అరెస్టు



ప్రజాశక్తి- తిరుమల: వకీల్ నే మోసం చేసిన మారుతీ అనే వ్యక్తిని తిరుమల పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. సోమవారం మధ్యాహ్నం రెండు వేరు వేరు ఘటనలో అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. శ్రీవారి బ్రేక్ దర్శనాలు, వస్త్రం సేవా టిక్కెట్లు ఇప్పిస్తానని మోసం చేసినట్లు తెలిపారు. లైఫ్ టైమ్ డోనార్ టికెట్లు తీయిస్తానని బళ్లారికి చెందిన అడ్వకేట్ వద్ద రూ.28 లక్షలు, శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్లు తీసిస్తానని మరో భక్తుడిని రూ.42వేలు మోసం చేసాడని తెలిపారు. నిందితుడు కర్ణాటక కు చెందిన ఎమ్మెల్యే, పాలక మండలి సభ్యుడి దగ్గర పిఆర్వోగా ఉన్నట్టు పోలీసు విచారణలో తేలింది. ఎమ్మెల్యేగా చెలామణి అవుతూ గతంలోనూ పలువురిని మోసగించాడని, దీపిపై లోతైన విచారణ చేపడుతున్నామని, ఎమ్మెల్యే ఫిర్యాదుతో కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

మోస్ట్ వాంటెడ్ స్మగ్లర్ అరెస్టు

- మరో 30 మంది స్మగ్లర్లు -15 దుంగలు, వాహనాలు, గొడ్డళ్లు స్వాధీనం



ప్రజాశక్తి- తిరుపతి(మంగళం): ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్‌ఫోర్సు (ఆర్ఎస్ఏ ఎస్టీఎఫ్) ప్రకాశం జిల్లా సంతనూతలపాడు వద్ద 30 మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు టాస్క్‌ఫోర్సు ఎస్పీ కే.చక్రవర్తి తెలిపారు. ఆయన సోమవారం టాస్క్‌ఫోర్సు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వీరి నుంచి 15 ఎర్రచందనం దుంగలు, 20గొడ్డళ్లు, 20 సెల్‌ఫోన్లు, టాటా కంపెనీ లారీ, బొలేరో వాహనంతో పాటు రూ.24వేలు స్వాధీనం చేసుకున్నామన్నారు. కర్నూలు రేంజి డీఐజీ ఎస్ సెంథిల్ కుమార్ ఆదేశాల మేరకు రాబడిన సమాచారంతో ఆర్ఎస్ఐలు వినోద్‌కుమార్, విశ్వనాథ్ టీమ్ ఆదివారం ఒంగోలు చేరుకున్నారు. ఒంగోలు- చీమకుర్తి రోడ్డు వద్ద సంతనూతలపాడు పోలీసుస్టేషను సమీపంలో తనిఖీలు చేస్తుండగా వీరిని గుర్తించినట్లు తెలిపారు. వీరిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా కొందరు తప్పించుకున్నారని, 31మందిని పట్టుకోగలిగినట్లు చెప్పారు. పట్టుబడిన వారిలో ప్రధాన ముద్దాయి గుద్దేటి రామనాథ రెడ్డి (37) ఉన్నట్లు తెలిపారు. ఎన్నో ఏళ్ళుగా ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ ఇటు పోలీసులు, టాస్క్‌ఫోర్స్ అధికారుల కళ్ళుగప్పి తిరుగుతున్న మోస్ట్ వాంటెడ్ ఎర్రచందనం స్మగ్లర్ గుద్దేటి రామనాథరెడ్డిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఇతనిపై వివిధ పోలీసు స్టేషన్లలో 60కేసులు, నాలుగు ఎన్బిడబ్ల్యులు ఉన్నాయన్నారు. పూర్తివిచారణ అనంతరం రామనాథరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ చక్రవర్తి తెలిపారు. డిఎస్పీలు చెంచుబాబు, మురళీధర్, ఆర్ఎస్ఐలు వినోద్ కుమార్, విశ్వనాథ్, సురేష్ బాబు, సిఐలు శ్రీనివాసులు, సురేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సకాలంలో పరిష్కారం చూపాలి: డిఆర్ఓ

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత కాలవ్యవధి లోపల ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలకు పరిష్కారం చూపాలని డిఆర్ఓ పెంచల కిషోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో డిఆర్ఓ తోపాటు ఏపిఐఐసి శ్రీనివాసులు, ప్రోటోకాల్ భాస్కర్‌నాయుడు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించి, స్పందన ఆన్లైన్ నమోదుతో రసీదులు అందించారు. రెవెన్యూ శాఖ 113, పిడి హౌసింగ్ 3, డిఆర్‌డిఏ 2, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం 3, జిల్లా వైద్యఆరోగ్య శాఖ 2, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ 8, జిల్లా అటవీశాఖ 2, జిల్లా పంచాయతీ అధికారి 1, పోలీస్‌శాఖ 6, జిల్లా విద్యాశాఖ 2, జిల్లా పౌర సరఫరాలశాఖ 2, డిఎల్‌పిఓ 1, ఏఈ ఇరిగేషన్ 1, మునిసిపాలిటీ 1, రోడ్లు, భవనముల శాఖ 2, వెరసి మొత్తం 147 వినతులు రావడం జరిగింది.

స్పందన సమస్యలన్ని పరిష్కరించాల్సిందే: కమిషనర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతిలోని సమస్యలపై వచ్చే ఫిర్యాదులను ముఖ్యంగా స్పందన, డయల్ యువర్ కమిషనర్‌కు వచ్చే ఫిర్యాదులు అన్నింటిని సకాలంలో పరిష్కరించాల్సిందేనని అధికారులను నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, స్పందనలో కమిషనర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కమిషనర్‌తోపాటు డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ పాల్గొన్నారు. డయల్ యువర్ కమిషనర్‌కు 6, స్పందనకు 17 పిర్యాధులు అందాయని తెలిపారు. వచ్చిన ఫిర్యాదులపై కమిషనర్ స్పందిస్తూ పిర్యాధులను త్వరగా పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూఅధికార్లు కెఎల్.వర్మ, సేతుమాధవ్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఎదుట వ్యక్తి సజీవ దహనానికి యత్నం



పోలీసు స్టేషన్ ఎదుట మంటల్లో మణికంఠ

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో : తిరుపతి జిల్లా చంద్రగిరిలో ఓ వ్యక్తి పోలీస్‌స్టేషన్ ఎదుట పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న ఘటన తిరుపతి జిల్లాలో కలకలం సష్టించింది. విజయవాడకు చెందిన మణికంఠ తమిళనాడు రాష్ట్రం తిరుత్తణికి చెందిన దుర్గని పెళ్లి చేసుకున్నాడు. వీరికి 8ఏళ్ల కుమార్తె, 5ఏళ్ల అభయ్ ఇద్దరు పిల్లలు ఉన్నారు. విజయవాడ నుంచి బతుకుతెరువు కోసం హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. మూడునెలలు క్రితం భర్తతో విభేదించిన దుర్గా తిరుపతికి చేరుకుంది. భాకరాపేట చెందిన సోను అలియాస్ బాషాతో పరిచయం ఏర్పడింది. దీంతో ఇద్దరు కలిసి చంద్రగిరి పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించే పగడాల శ్రీనివాసులు సహకారంతో భాకరాపేటలో మకాం పెట్టారు. విషయం తెలుసుకున్న భర్త మణికంఠ చంద్రగిరి పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని కానిస్టేబుల్ శ్రీనువాసులను నిలదీశాడు. భార్యను వదిలేసి వెళ్లిపోవాలని... లేకుంటే దొంగతనం కేసుపెట్టి లోపలేస్తానని కానిస్టేబుల్ బెదిరించాడు. దీంతో మనస్తాపం చెందిన మణికంఠ స్టేషన్ పక్కనే ఉన్న పెట్రోల్ బంక్ నుంచి 5 లీటర్లు తీసుకొచ్చి ఒంటిపై పోసుకుని నిప్పు అంటించుకున్నాడు. మంటలతో అలాగే స్టేషన్‌లోకి వెళ్లి ఆర్తనాదాలు చేశాడు. పోలీసులు, స్థానికులు మంటలను ఆర్పారు. అందుబాటులో 108 అంబులెన్స్ లేకపోవడంతో పశు వైద్య సంచార వాహనంలో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారు..

మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి

జోరు వానలో ధర్నా : సిఐటియు



ప్రజాశక్తి- వెంకటగిరి: ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం జోరువానలోనూ పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి, మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వడ్డీపల్లి చెంగయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే పర్మినెంట్ చేయాలని లేదంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు అసెంబ్లీలో మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల కష్టాలు, బాధలు గురించి అసెంబ్లీలో బల్లగుద్దిమరీ మాట్లాడారని గుర్తు చేశారు. టిడిపి ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల్ని పర్మినెంట్ చేస్తానని మాట తప్పిందని మోసం చేసిందని ఆనాడు విమర్శించారని మరి ఇప్పుడు వైసిపి ప్రభుత్వం కూడా మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం పర్మినెంట్ చేయకుండా మోసం చేసిందని ఎద్దేవా చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికులందరూ కూడా ఏకమై పోరుబాటు పట్టారని, పోరాడి విజయం సాధిస్తామని హెచ్చరించారు. సిఐటియు పట్టణ అధ్యక్షులు టి.సుబ్బయ్య, కార్యదర్శి ఎస్.ప్రసాద్, కార్మికులు పాల్గొన్నారు.

శ్రీసిటీలో టిహెచ్‌కె పరిశ్రమ 'ఓపెన్ హౌస్' వేడుక

దేశంలో తమ మొట్టమొదటి పరిశ్రమ ఏర్పాటు
లీనియర్ మోషన్ గైడ్‌ల ఉత్పత్తిలో అగ్రగామి
చంద్రయాన్-3 మిషన్ లోను
పరిశ్రమ ఉత్పత్తుల వినియోగం



ప్రజాశక్తి- వరదయ్యపాలెం

దేశంలో తమ మార్కెట్ విస్తరణ, కొత్త అవకాశాల పెంపు ధ్యేయంగా శ్రీసిటీలోని టిహెచ్కె ఇండియా ప్రై.లి. పరిశ్రమ సోమవారం తమ ప్లాంట్ ఆవరణలో 'ఓపెన్ హౌస్' వేడుక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈపరిశ్రమ జపాన్‌కు చెందిన ప్రముఖ టిహెచ్కె కంపెనీ లిమిటెడ్ అనుబంధ సంస్థ. ఇది దేశంలో వివిధ రంగాలలో వినియోగించే లీనియర్ మోషన్ గైడ్‌లు, ఇతర పరికరాలను ఉత్పత్తి చేసే ఏకైక ఉత్పత్తి కేంద్రం. టిహెచ్కె కంపెనీ లిమిటెడ్ సీఈఓ, ఇండియా ఛైర్మన్ అకిహిరో తెరామాచి జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా వేడుకను ప్రారంభించగా జపాన్ మాజీ రాయబారి యసుకుని ఇనోకి, కాన్సుల్ జనరల్ మసయుకి టాగా, ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ కమిషనర్ సిహెచ్ రాజేశ్వర రెడ్డి, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, పరిశ్రమకు చెందిన పలు కస్టమర్ పరిశ్రమల సీఈఓలు, జపాన్‌కు చెందిన సీనియర్ ప్రభుత్వ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా అకిహిరో తెరామాచి మాట్లాడుతూ తమ పరిశ్రమకు సహకారం అందిస్తున్న కస్టమర్‌లు అతిథులకు ధన్యవాదాలు తెలిపారు. కంపెనీ చరిత్రను వివరిస్తూ, కస్టమర్ల డిమాండ్, భారతదేశం ఆర్థికవద్ధి, ప్రభుత్వ 'మేక్ ఇన్ ఇండియా విధానం' కారణాలుగా భారతదేశంలో తమ మొదటి ఉత్పత్తి యూనిట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, శ్రీసిటీ వారి అద్భుతమైన సహకారానికి కతజ్ఞతలు తెలిపారు. నిరంతరాయ నాణ్యమైన విద్యుత్, నీటి సరఫరా, సమీపంలో ఓడరేవులు, పలు జపాన్ కంపెనీల ఉనికితో అద్భుత మౌలిక సదుపాయాలు కలిగివున్న శ్రీసిటీ పారిశ్రామిక వాడను తమ ప్లాంట్ ఏర్పాటుకు ఎంచుకున్నామని చెప్పారు. ఈ ప్లాంట్‌లో నవంబర్ 2021లో ఉత్పత్తులు ప్రారంభించామని, అధిక-నాణ్యత కలిగిన లీనియర్ మోషన్ గైడ్‌లను ఉత్పత్తి చేస్తున్నట్లు వివరించారు. తమ ఉత్పత్తులను మెషిన్ టూల్స్, మెడికల్ ఎక్విప్‌మెంట్, డైమండ్ ప్రాసెసింగ్, స్టోన్ కటింగ్, రైల్వే, ఏవియేషన్, స్పేస్‌తో సహా భారతదేశంలోని వివిధ పరిశ్రమలకు సరఫరా చేస్తామన్నారు. ప్రతిష్టాత్మక చంద్రయాన్-3 ప్రాజెక్ట్ లోను ఈఉత్పత్తులను వినియోగించినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈవి పరిశ్రమ, సెమీకండక్టర్ పరికరాల తయారీ పరిశ్రమ, పునరుత్పాదక ఇంధన పరిశ్రమ, ఆటోమేషన్ పరికరాల కోసం ఉత్పత్తులను సరఫరా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. శ్రీసిటీ ప్లాంట్ ఉత్పత్తులను దేశీయ మార్కెట్‌తో పాటు పలు దేశాలకు ఎగుమతి కూడా చేయనున్నట్లు వెల్లడించారు. రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ ప్రెసిషన్ ఇంజినీరింగ్ విభాగంలో మరో ప్రముఖ పరిశ్రమ శ్రీసిటీలో కొలువు తీరినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. దేశంలోనే ఇది టిహెచ్కెకు చెందిన ఏకైక తయారీ కేంద్రంగా దీనికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. టిహెచ్కె ఉనికితో దీనికి మద్దతు ఇచ్చే పలు భారీ తయారీ పరిశ్రమలు ఖచ్చితంగా శ్రీసిటీకి తరలివస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మంచి వద్ధి సాధించాలని టిహెచ్కె యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపారం చేయడం వల్ల కలిగే వివిధ ప్రయోజనాలను వివరిస్తూ, రాష్ట్రంలో తమ యూనిట్ ఏర్పాటుకు ప్రాధాన్యతనిచ్చినందుకు ఆంధ్ర ఆర్థిక అభివద్ధికి సహకరించినందుకు టిహెచ్కె యాజమాన్యానికి రాజేశ్వర రెడ్డి కతజ్ఞతలు తెలిపారు. శ్రీసిటీ డీటీజడ్ లో 50 ఎకరాల స్థలంలో సుమారు రూ. 600 కోట్లు పెట్టుబడితో నెలకొల్పిన ఈ పరిశ్రమలో దాదాపు 400 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభించింది. కార్యక్రమంలో భాగంగా ప్లాంట్ నిర్మాణం ప్రారంభదశలో టిహెచ్కెతో అనుబంధం కలిగి ఉన్న కంపెనీల ప్రతినిధులకు అకిహిరో తెరామాచి ప్రశంసాపత్రాలను అందించారు.

కరాటేలో మెరిసిన 'వెన్నెల'

- ఆల్ ఇండియా చాంపియన్ షిప్ పోటీల్లో విశేష ప్రతిభ
- ఫైట్‌లో స్వర్ణం, కటాలో వెండి పతకాలు కైవశం



ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో:

ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో తిరుపతి గ్రామీణ మండలంకు చెందిన చిన్నారి వెన్నెల తన ప్రతిభతో మెరిసింది. కరాటేలో నిర్వహించిన ఫైట్ పోటీల్లో స్వర్ణపతకం సాధించగా కటాలో వెండి పతకాన్ని సొంతం చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. తిరుపతి గ్రామీణ మండలం కుంట్రపాకం గ్రామానికి చెందిన హరిబాబు, కవితల కుమార్తె వెన్నెల తిరుపతి నగరంలోని రత్నం గ్లోబల్ స్కూల్‌లో 8వ తరగతి చదవుతోంది. కరాటేపై ఆసక్తి చూపడంతో తల్లిదండ్రులు ఆమెను ప్రోత్సహించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి వచ్చి తిరుపతిలో కరాటే మాస్టర్‌గా శిక్షణా కేంద్రం నడుపుతున్న సింహాచలం వద్ద శిక్షణ ఇప్పించారు. ఈ క్రమంలో ఈనెల 17వ తేదీన తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలలో వెన్నెలకు అవకాశం కల్పించారు. తన కోచ్ సూచనల మేరకు వెన్నెల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని విజేతగా స్వర్ణం, వెండి పతకాలను సాధించుకుంది. దేశ వ్యాప్తంగా 8 రాష్ట్రాల నుంచి 1250 మంది పోటీలో పాల్గొనగా అండర్-13 బాలికల విభాగంలో వెన్నెల తన ప్రతిభను చాటుకున్నారు. వచ్చే ఏడాది జనవరి మాసంలో బంగ్లాదేశ్ వేదికగా జరిగే అంతర్జాతీయ కరాటే పోటీలకు వెన్నెల ఎంపికవడంతో ఆమెకు తన కోచ్ సింహాచలం మరింత శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. అతి త్వరలో ఏసియా కరాటే పోటీల్లో పాల్గొని, ఆ తర్వాత ఇండియా తరపున ప్రపంచ స్థాయి పోటీల్లో పాల్గొనడమే లక్ష్యంగా కరాటే శిక్షణ తీసుకుంటున్నట్లు వెన్నెల స్పష్టం చేశారు. కరాటే చాంపియన్ షిప్ పోటీలలో అత్యంత ప్రతిభను కనబరచి స్వర్ణ, వెండి పతకాలు సొంతం చేసుకున్న చిన్నారి వెన్నెలను సోమవారం తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. కుంట్రపాకం నుంచి జాతీయ స్థాయి కరాటే పోటీలకు హాజరై విజేతగా నిలవడం నిజంగా అభినందనీయమని, భవిష్యత్తులో మరోన్నో విజయాలు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు.

వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లపై టీటీడీ ఈవో సమీక్ష



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఈవో

ప్రజాశక్తి- తిరుమల: వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా డిసెంబర్ 23 నుంచి జనవరి ఒకటో తేదీ వరకు పది రోజులపాటు భక్తులకు కల్పించనున్న వైకుంఠ ద్వారదర్శన ఏర్పాట్లపై టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి సోమవారం తిరుమల అన్నమయ్య భవనంలో సీనియర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈవో మాట్లాడుతూ శ్రీవారి దర్శనార్థం వచ్చే సామాన్య భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల్లో సిబ్బంది అప్రమత్తంగా పనిచేసేలా అధికారులు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. నిఘా, భద్రత అధికారులు పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుని తిరుమలలోని ముఖ్యమైన ప్రాంతాలతో పాటు, తిరుపతిలోని తొమ్మిది ప్రాంతాల్లో ఏర్పాటుచేయనున్న సర్వదర్శనం కౌంటర్ల వద్ద భద్రత, భక్తుల రద్దీ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చంటి పిల్లల తల్లిదండ్రులతో పాటు వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, రక్షణ సిబ్బందికి ప్రత్యేక దర్శనాలను ఈ పది రోజులపాటు రద్దు చేసినట్లు తెలిపారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారు మినహా ఇతరుల నుండి ఈ పది రోజులపాటు వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవని వెల్లడించారు. భక్తులు క్యూ లైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండడాన్ని నివారించేందుకు భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తున్నామని తెలియజేశారు. ఇందులో భాగంగా 2.25 లక్షల రూ.300లు ప్రత్యేక ప్రవేశదర్శనం టికెట్లు నవంబరు 10న విడుదల చేశామన్నారు. తిరుపతిలోని సర్వదర్శనం కౌంటర్లలో డిసెంబరు 22 నుండి మొత్తం 4,23,500 టోకెన్లు మంజూరు చేస్తామని తెలిపారు. భక్తుల కోసం రోజుకు 7 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో ఉదయం 6 నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు అన్నప్రసాదాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కల్యాణకట్టల్లో తగినంతమంది క్షురకులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. శ్రీవారి ఆలయం, ఇతర ప్రాంతాల్లో ఆకట్టుకునేలా పుష్పాలంకరణ, విద్యుద్దీపాలంకరణ చేపట్టాలన్నారు. భక్తులకు సేవలందించేందుకు తగినంతమంది శ్రీవారిసేవకులను ఆహ్వానించాలని సూచించారు. సమీక్షలో టీటీడీ జెఈవోలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఎస్ఇ-2 జగదీశ్వర్‌రెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం పాల్గొన్నారు.

కంచిమఠానికి భూమి కేటాయింపు ప్రతిపాదనలు విరమించుకోవాలి: ఎస్‌ఎఫ్‌ఐ


ఎస్వీయు రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - క్యాంపస్: రాష్ట్రంలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి సంబంధించిన భూమిని కంచి మఠానికి కేటాయింపునకు ఎటువంటి అభ్యంతరం లేదని లేఖ పంపడం సమంజసం కాదని, తక్షణమే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య ఓ.ఎమ్.డి హుస్సేన్‌కి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మాధవ్ మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి టిటిడి నుండి కేటాయించిన 1200 ఎకరాల భూమిలో వివిధ అవసరాల రీత్యా వేర్వేరు సంస్థలకు కేటాయించడం ద్వారా ప్రస్తుతం 600 ఎకరాలకు లోబడి ఎస్వీయూ కుంచించుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మాస్టర్ ప్లాన్‌రోడ్లు, అనధికారికంగా మున్సిపల్ కమిషనర్ గెస్ట్‌హౌస్, అదనపు సెల్‌ఫోన్ టవర్స్ లాంటి అనేక విషయాలలో విద్యార్థులు, సిబ్బంది అభిప్రాయాలకు విరుద్ధంగా అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. యూనివర్సిటీ అధికారులు పదవులు శాశ్వతం కాదని, సంస్థ శాశ్వతం అనే విషయాన్ని మర్చిపోయి నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. యూనివర్సిటీ భూములు, భవనాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని విద్యార్థుల్లోకి తీసుకొని వెళ్ళి, విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతరులని కలుపుకుని భూములు, భవనాలు పరిరక్షణ కోసం ఆందోళనలకు సిద్ధం చేస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భగత్ రవి, ఉపాధ్యక్షులు అక్బర్, అశోక్ నాయకులు రామాంజి, అజయ్, వినోద్, హంపయ్య, వెంకటేష్, భవాని, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల నిరసన



ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) అనుబంధం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం గూడూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ పట్టణాలు, నగరాలు, పరిశుభ్రం చేసి, ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని, పరిరక్షిస్తున్న, దళిత, గిరిజన, బలహీనవర్గాలకు చెందిన మున్సిపల్ పారిశుద్ధ్య ,ఇంజనీరింగ్ కార్మికులకు జగనన్న హామీ మేరకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నగరాల సుందరీకరణ, అమృత పట్టణాలు, స్వచ్ఛ భారత్, వంటి ఆకర్షణీయమైన పేర్లు పెట్టి కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తున్నాయి తప్ప, మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను గాలి కొదిలేస్తు న్నాయని, చాలీ చాలని వేతనాలతో కుటుంబాలు గడవక అవస్థలు పడుతున్నా పట్టించుకునే దిక్కు లేదని ముఖ్యమంత్రి గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు బి గోపీనాథ్, గూడూరు సిపిఎం సెంటర్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, సిఐటియు పట్టణ అధ్యక్షులు బి.వి రమణయ్య, ప్రధాన కార్యదర్శి యస్.సురేష్, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, పామంజి మణి, జిల్లా కమిటి సభ్యులు బి.పెంచల ప్రసాద్ (పి.పి), బి మురళి,టి. రాఘవయ్య,పట్టణ అధ్యక్షులు బి. రమేష్,కార్యదర్శి, దార కోటేశ్వరావు, శ్రామిక మహిళా సంఘం కార్యదర్శి సంపూర్ణమ్మ, వద్దమ్మ,పెంచలమ్మ నారాయణమ్మ, సుబ్బమ్మ వనమ్మ, మునెమ్మ,పెంచలమ్మ, పాల్గొన్నారు.

మధ్యతరగతి కుటుంబాల అంశమే ఎంసిఎం చిత్రం


చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న చిత్ర యూనిట్ సభ్యులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): యూత్ ప్రిన్స్ నిర్మాణంలో ప్రస్తుత సమాజంలో మధ్య తరగతి కుటుంబాల ఇతివృత్తాలను కథాంశంగా చేసుకుని తెరకెక్కిస్తున్న చిత్రం మిడిల్ క్లాస్ మెమొరీస్ (ఎంసిఎం) అని చిత్ర దర్శకుడు ఎస్.కె దర్బార్ తెలిపారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ను చిత్ర యూనిట్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్బార్ మాట్లాడుతూ మధ్య తరగతి కుటుంబంలో జరిగే సన్నివేశాలు (ప్రేమ, కామెడీ, యాక్షన్ తో) కూడిన ఆకర్షణీయమైన అంశాలు చిత్రంలో ప్రేక్షకులను అలరిస్తాయని చెప్పారు. చిన్న బడ్జెట్ తో తిరుపతి స్థానిక కళాకా రులతో చిత్రం మొత్తం తిరుపతి పరిసర ప్రాంతాలలో చిత్రీకరించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ చిత్రం షూటింగ్ 25 శాతం పూర్తి అయిందని, ఈ నెల 22 నుంచి రెండవ షెడ్యూల్ మొదలవు తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు మెచ్చేదిగా ఈ చిత్రాన్ని రూపొందిస్తు న్నామన్నారు. చిన్న స్థాయి చిత్రా లను, వాటిని చిత్రీకరిస్తున్న లోకల్ కళాకారులను ఆదరించాలని తిరుపతి ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు. ఈ సమావేశంలో సాయికళా ఫౌండేషన్ ఛైర్మన్ మధుసూదన్, చిత్ర నిర్మాత పునీత్ సాయి, జ్యోతి, డైరెక్టర్ దర్బార్, అసిస్టెంట్ డైరెక్టర్ వంశీ పాటూరి, సూరజ్, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ మోహన్, నటీ నటులు కార్తీక్, మనోజ్, సుమతి, నీరజ, రేవతి, జ్యోతి పాల్గొన్నారు.

విద్యార్థులకు అద్దాలు పంపిణీ


విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -దొరవారిసత్రం : రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యం దృష్ట్యా గత నెలలో నిర్వ హించిన జగనన్న ఆరో గ్య సురక్ష కార్యక్ర మంలో భాగం గా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు దృష్టి లోపాలు పరీక్షలు నిర్వహించారు. వారిలో లోపాలు ఉన్న వారిని గుర్తించి కంటి అద్దాలకు సిఫార్సు చేశారు. నేడు అంధత్వ నివారణ సంస్థ ద్వారా విద్యార్థులకు మంజూరైన కంటి అద్దాలను ఏకొల్లు హైస్కూలు విద్యార్థినులకు ఆప్తమాలజిస్ట్ లలిత్ కుమార్ హెడ్మాస్టర్ నరసింహారావు సమక్షంలో సోమవారం అద్దాలు అందించారు. అద్దాలు వాడు కునే విధానాన్ని, వాటి వల్ల ఉపయోగాలు విద్యార్థులకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఇ సుధాకర్, ఏఎన్ఎం డోరతి, శ్రావణి, ఆశ కార్యకర్త మంజుల, పిఈటి ధనంజయ పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు ఎస్కెఆర్ ప్రభు త్వ డిగ్రీ కళాశా లలో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వరప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లా డుతూ గత టిడిపి ప్రభుత్వంలో 35 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వకుండా మోసం చేసిందని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు లక్షలా 50 వేల ఉద్యోగాలు ఇచ్చింది తెలిపారు. ఈ జాబ్ మేళాలో 19 పెద్ద కంపెనీలు వచ్చాయని యువత వారి స్కిల్స్ తగిన విధంగా అవకాశాలు వస్తాయని తెలిపారు. పలు కంపెనీలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ క్యామ్ మోహన్, ఎంప్లాయిమెంట్ అధికారి రమణ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, నాయకులు బొమ్మిడి శ్రీని వాసులు, నరసయ్య, మురళి, సుఖాన్, రుద్రరాజు, పలు కంపెనీల ప్రతినిధులు, విద్యార్థుల, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ప్రజాశక్తి -కోట : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటాలని వాకాడు జడ్పిటిసి రైతు రామకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం కోట మండలంలోని డాక్టర్ అంబేద్కర్ ఎస్సి గురుకుల పాఠశాలలో మొట్టమొదట మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ ఎస్సీ గురుకుల పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ అద్దూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో టెంకాయ చెట్లు, మామిడి చెట్లను జడ్పిటిసి రౌతు రామకృష్ణ, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు చేతుల మీదగా మొక్కలు నాటారు. కోట బీసీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ నారాయణ రావు, గూడూరు సమీపంలోని బీసీ బాలికల గురుకులంలో ప్రిన్సిపాల్ రామ్మూర్తి ఆదేశాల మేరకు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వాకాడు జడ్పిటిసి రౌతు రామకృష్ణ, ప్రిన్సిపాల్‌లు ఏవిఎల్, రామ్మూర్తి, నారాయణ రావు, బాబురావు, విద్యార్థులు పాల్గొన్నారు.

మయూరి శ్యామ్ యాదవ్‌కు సత్కార్ అవార్డు



ప్రజాశక్తి -గూడూరు రూరల్: తిరుపతి జిల్లా గూడూరు కు చెందిన ప్రముఖ సంఘ సేవ కులు, శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ డి ఆర్‌యుసిసి మెంబర్ రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) కు రోటరీ క్లబ్ 2022-2023 సంవత్సరానికి సత్కార్ అవార్డును ప్రదానం చేసింది. బొంబాయి టు గోవా 'కోస్తా సెరెనా క్రూయిస్' లో నిర్వహించిన సత్కార్ అవార్డు ఫంక్షన్‌లో మాజీ రోటరీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మహేశ్ కొట్బాగి, మాజీ రోటరీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వెంకటేష్, 3160 మాజీ డిస్ట్రిక్ గవర్నర్ ఒమ్మిన సతీష్ బాబు అవార్డును మయూరి శ్యామ్ యాదవ్‌కు అందించారు. రోటరీ క్లబ్స్ ద్వారా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేసిన రోటరీ క్లబ్స్, రొటేరియన్స్‌ను గుర్తించి వారికి అవార్డ్స్ ఇవ్వటం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగానే 2022 -2023 సంవత్సరానికి అసిస్టెంట్ ట్రైనర్ గా కోస్టల్ జోన్ 2 లో ఉన్న క్లబ్స్ ను సమన్వయ పరిచేందుకు సత్కార్ అవార్డును మాజీ రోటరీ ఇంటర్నేషనల్ డైరెక్టర్స్ మహేష్ కొట్బాగి, వెంకటేష్, 3160 మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఒమ్మిన సతీష్ బాబు ద్వారా మయూరి శ్యామ్ యాదవ్ కు అందించారు.

ఘట్టమనేని కుటుంబానికి పరామర్శ



ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : తిరుపతి జిల్లా వెంకటగిరి మండలంలోని కమ్మ వారి పల్లికి మాజీ ఎమ్మెల్యే గురుకుల రామకృష్ణ టిడిపి కార్యకర్త ఘట్టమనేని చలమయ్య భార్య రాజేశ్వరమ్మ మరణిం చడంతో భౌతిక దేహానికి సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారు ఓదా ర్చారు. పరామర్శించిన వారిలో టిడిపి కార్యకర్తలు ఉన్నారు.

రాజస్వి దేవికి డాక్టరేట్



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో అప్లైడ్ మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ విభాగ పరిశోధక విద్యార్థిని యం.రాజస్వి దేవికి డాక్టరేట్ ప్రదానం చేశారు. ప్రొఫెసర్ పి.సువర్ణలత దేవి, ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సి. హెచ్.అప్పారావు సంయుక్త ఆధ్వర్యంలో " ఏవాల్యేషన్ ఆఫ్ యాంటీ హైపర్ గ్లైసిమిక్ యాక్టివిటీ ఆఫ్ కమ్మెలినా బెంగాలెన్సిస్" అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించినందుకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు రిజిస్ట్రార్ ఒక ప్రకటనలోతెలిపారు. ఈ సందర్భంగా కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ ప్రొఫెసర్.ఎ. శ్రీదేవి, డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్.బి జీవన జ్యోతి అభినందనలు తెలిపారు.

ఆర్‌బికెను ప్రారంభించిన మంత్రి


రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి రోజా

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండలం పరమేశ్వర మంగళం పంచాయతీలో రైతుల అభివృద్ధి కోసం 21.80. లక్షల రూపాయల వ్యయంతో నిర్మాంచిన రైతు భరోసా కేంద్రాన్ని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల క్రీడా శాఖ మంత్రి ఆర్‌కె రోజా సోమవారం ప్రారంభించారు. పరమేశ్వర మంగళం రైతులు, గ్రామ ప్రజలు మంత్రికి గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి రైతుల పక్షపాతి అని, రైతుల అభివృద్ధి కోసం పలుచోట్ల రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు కావలసిన విత్తనాలు, ఎరువులు, వారి గ్రామంలోనే పొంది పంటలు పం డించు కునేందుకు వీలుగా రైతు భరోసా కేంద్రా లను ఏర్పాటు చేస్తు న్నా రని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండ లం ఎంపీపీ, ముని వేలమ్మ, వైస్ ఎంపీపీలు, విమల మ్మ, మునుస్వామి రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచు లు, అధికారులు, పార్టీ కన్వీనర్, జెసిఎస్ కన్వీనర్, వైసిపి కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓట్లను టిటి కండ్రిగ పోలింగ్ బూత్‌కు మార్చండి..

తహశీల్దారుకి ఓటర్ల వినతి


తహశీల్దాకు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి -రామచంద్రాపురం: 'మా గ్రామంలోని ఓట్లను తాటితోపు కండ్రిగ పోలింగ్ బూత్ కు మార్చాలని మండలంలోని కొత్త కండ్రిగ పంచాయతీలోని చెరువు గ్రామ స్తులు డిమాండ్ చేశారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ జి చిన్న వెంకటేశ్వర్లకు గ్రామస్తులు వినతిపత్రం అందించారు. గత 50 సంవత్స రాలుగా తమ గ్రామస్తులు తాటితోపు కండ్రిగ గ్రామంలోని పోలింగ్ బూత్ లో ఓట్లు వేసే వాళ్లమని, ఇటీవల పోలింగ్ కేంద్రాల మార్పు చేసిన సందర్భంలో తమ గ్రామానికి చెందిన ఓట్లను యాగప్పరెడ్డి కండ్రిగ పోలింగ్ కేంద్రానికి అప్పటి అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మార్పు చేశారని తహశీల్దార్ కి తెలిపారు. తమ గ్రామం నుండి యాగప్ప రెడ్డి కండ్రిగ గ్రామంలోని పోలింగ్ కేంద్రా నికి వెళ్లాలంటే సుమారు రెండు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామానికి పక్కనే ఉన్న తాటితోపు కండ్రిగ పోలింగ్ కేంద్రానికి తమ ఓట్లను మార్చాలని కోరారు. స్పందించిన అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ జిసి వెంకటేశ్వర్లు జిల్లా ఎన్నికల అధికారి మాటా ్లడుతూ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, టిడిపి మండల మాజీ అధ్యక్షులు కోరా హరి ప్రసాద్ పాల్గొన్నారు.

రైతులకు నష్టం వాటిల్లకూడదు: తహశీల్దారు

ప్రజాశక్తి బాలాయపల్లి : రీ సర్వేలో రైతులకు ఎటువంటి పరిస్థితుల్లో నష్టం జరగకుండా ప్రత్యేకమైన నిఘా ఉండాలని తహసిల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న తహసిల్దార్ కార్యాల యంలో రీ సర్వేపై సర్వేర్లకు రెవెన్యూ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి ప్రలోభాలకు లొంగకుండా రైతులకు నష్టం జరగకుండా ఎవరైతే భూమిలో సాగు చేస్తున్నారో వారి వివరాలు తో పాటు క్షుణ్ణంగా పరిశీలించి వాళ్లకి జీటీ ఇవ్వా లన్నారు. రైతులు కోసం మనం పనిచేయాలని కోరారు. ఇక అసైన్మెంట్ భూములు వివరాలు సేకరించాలని తెలిపారు. అనంతరం ప్రస్తుతం రీ సర్వే జరుగుతున్న గ్రామాలలో ఇప్పటివరకు సర్వే ఎంత శాతం జరిగింది,ఇంకా ఎంత శాతం జరగవలసి ఉంది తో రీతిగా తన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పూర్ణ, మండల సర్వే శరత్, వీఆర్‌ఓలు ,సర్వేర్లు పాల్గొన్నారు.

విజ్ఞాన సంపదకు నిలయాలు గ్రంథాలయాలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : తరతరాలకు విజ్ఞాన సంపదను అందించేవి గ్రంథాలయాలని పుత్తూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి అన్నారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో జాతీయ గ్రంథాలయ వారో త్సవాలు ముగింపు సమావేశం నిర్వహించారు. ఈసభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నవయసునుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకో వాలన్నారు. ముఖ్య అతిథిగా తెలుగు భాషోద్యమమ సమితి (తిరుపతి) అధ్యక్షురాలు. గంగవరం శ్రీదేవి హాజరయ్యారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి యం శ్రీనివాసులు, వి వీరయ్య తదితరులు హాజరయ్యారు.


పుస్తక పఠనం ద్వారా ఉన్నత స్థాయి తెలివితేటలు పెంపొందించుకోవాలని. మండల విద్యాశాఖ అధికారి. తిరుమల రాజు. మున్సిపల్ ఛైర్మన్ ఏ హరి పేర్కొన్నారు. 56వ జాతీయ గ్రంథాలయవారోత్సవాలలో ముగింపు సమావేశంలో గ్రంథా లయ అధికారి మీనా కుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా పుత్తూరు మునిసిపల్ ఛైర్మన్ అనంగి హరి. వైస్ ఛైర్మన్ శంకర్, కౌన్సిలర్ ఏకాంబరం, మండల విద్యాశాఖాధికారులు తిరుమలరాజు, సుబ్రమణ్యం విచ్చేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆవు పాఠశాలల ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్సుమెంట్ చెల్లించాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: విద్యాసంవత్సరం మొదలై నెలలు గడుస్తున్నా విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందనీ, వెంటనే ఫీజు రియంబర్స్ మెంట్ చెల్లించాలని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల ఆందోళనలు దష్టిలో ఉంచుకుని తక్షణమే ఫీజులు విడుదల చేయాలని కోరారు. నాలుగేళ్లుగా పీజీ కోర్సుల బకాయిలు రూ.450కోట్లు పెండింగ్లో ఉందనీ, టిడిపి ప్రభుత్వ హయాంలో పీజీ కోర్సులకి ఫీజులు చెల్లించగా, ఈ ప్రభుత్వం వచ్చాక నిలిపేశారని వాపోయారు. విద్యాదీవెన, వసతిదీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం, ఈ నాలుగున్నరేళ్లలో ఒక్క ఏడాదీ సకాలంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ చేయలేదని విమర్శించారు. కొత్తగా విద్యా దీవెన డబ్బులను విద్యార్థి, వాళ్ల తల్లి జాయింట్ అక్కౌంటులో వేస్తామంటూ మెలిక పెట్టడం సమంజసం కాదన్నారు.

పాలియేటివ్ కేర్ నొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది..

స్విమ్స్ డైరెక్టర్




ప్రజాశక్తి- తిరుపతి సిటీ: పాలియేటివ్ కేర్ అనేది ప్రత్యేకమైన వైద్య సంరక్షణ, ఇది నొప్పి, తీవ్రమైన అనారోగ్యం, ఇతర లక్షణాల నుండి ఉపశమనం లభిస్తుందని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఏఆర్.కుమార్ తెలిపారు. స్విమ్స్ పెయిన్, పాలియెటివ్ కేర్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం అతిథి ఉపన్యాసం నిర్వహించారు. స్థానిక పద్మవతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ పాలియేటివ్ కేర్ వైద్యచికిత్సల నుండి దుష్ప్రభావాలను ఎదుర్కోవడానికి కూడా సహాయప డుతుందన్నారు. పాలియేటివ్ కేర్ లభ్యతనీ పరిస్థితిని నయం చేయగలదా? అనేదానిపై ఆధారపడి ఉండదు. వైద్య రంగంలో వచ్చిన విప్లవతమైన మార్పుల్లో పాలిటివ్ కేర్ విప్లవాత్మకం మార్పును సంతరించుకుందన్నారు. పుట్టిన ప్రతిమనిషికి మరణం తప్పదని అయితే అనారోగ్యం భార్యను పడిన మనిషి జీవిత కాలాన్ని పొడిగించి తుది శ్వాస వరకు సుఖంగా జీవింప చేయడంలో పాలియేటివ్ కేరు ఉపయోగపడుతుందన్నారు. అనంతరం కేరళ తిరువనంత పురానికి చెందిన డాక్టర్ రాధా వెంకటేషన్ ప్రత్యేక అతిథిగా హాజరై మాట్లాడుతూ చావుని వాయిదా వేయడానికి అయితే రోగి ఆయు ప్రమాణాన్ని పాలియేటివి కేర్ ద్వారా పెంచవచ్చునన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా దాని గురించి వివరించారు. అనంతరం రాధా వెంకటేషన్‌ను సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ కోటిరెడ్డి డాక్టర్ నాగరాజు, వైద్యులు వైద్యవిద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ బాలల హక్కుల పరిరక్షణ ఉత్సవాలు

ప్రజాశక్తి- ఏర్పేడు : మండలంలోని బండారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ తిరుపతి బెంగళూరు వారి సహకారాలతో అంతర్జాతీయ బాలల హక్కుల పరిరక్షణ ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏర్పేడు మండల విద్యాశాఖ అధికారి 2 దయాకర్ రావు విద్యార్థులు బాలల హక్కులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలలందరూ వారి హక్కులను వినియోగించుకుని బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరి సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రధానోపా ధ్యాయులు నిర్మల్ కుమార్ మాట్లాడుతూ బాలల హక్కుల పరి రక్షణ అందరి బాధ్యత అని నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు.ప్రగతి సంస్థ వ్యాసరచన, చిత్ర లేఖన, వక్తృత్వం, మ్యూజికల్ చైర్స్, రన్నింగ్ రేస్ వంటి ఈవెంట్స్ జరిపి బహుమతులు అందించారు. ఈ కార్యక్ర మంలో ఏర్పేడు పీహెచ్‌సి సిబ్బంది, బండారుపల్లి గ్రామ సచివాలయం సిబ్బంది, ఎమ్మెస్ కె, ప్రగతి ఎంసిఓ శిరీష, వెంకటేష్, సురేష్ పాల్గొన్నారు.

పిల్లలు సమాజం పట్ల మంచి భావన కలిగి ఉండాలి



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): పిల్లలు కుటుంబం సమాజం పట్ల మంచి భావనతో కలిగి ఉండి మంచి పౌరులుగా ఎదగాలని ఎమరాల్డ్స్ కళాశాల డైరెక్టర్ విశ్వనాథరెడ్డి తెలిపారు. బాలుర వారోత్సవాలలో భాగంగా తిరుపతి- కరకంబాడి మార్గంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో నిర్వహించిన కార్యక్రమానికి డైరెక్టర్ విశ్వనాథరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ సమాజంలో మంచి పౌరులుగా ఎదగడానికి అంది వచ్చే అవకాశాలను వినియో గిం చు కుంటూ తగిన గుర్తిం పు పొందాలని బాలురకు చెప్పారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కృష్ణమ నాయుడు, రవికుమార్, జె జె బి సభ్యులు నారాయణరెడ్డి, మంజుల, పర్యవేక్షణ అధికారులు షణ్ముఖరావు, సుధాకర్, ఉప పర్యవేక్షణ అధికారి త్రినాధ్ రావు, బాలుర సంక్షేమ అధికారులు మోహన్ బాబు, లక్ష్మీపతి పాల్గొన్నారు.

ఎస్‌వి యూనివర్సిటీ కరాటే టోర్నమెంటులో శ్రీవిద్య డిగ్రీ కళాశాల విద్యార్థికి ద్వితీయ బహుమతి


ఆసిఫ్‌ను అభినందిస్తున్న శ్రీ విద్య డిగ్రీ కళాశాల కరస్పాండెంటు ఉమా మహేశ్వర్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఎస్‌వి యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ అథ్లెటిక్ మీట్ పురుషుల కరాటే టోర్న మెంట్ - 2023లో శ్రీ విద్యా డిగ్రీ కళాశాల పుత్తూరుకు చెందిన ఎస్ ఆసిఫ్ బికాం మొదటి సంవత్సరం విద్యార్థి యూని వర్సిటీ స్థాయిలో ద్వితీయ బహు మతి గెలు పొందారు. యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ప్రొఫెసర్ ఎం శివ శంకర్ రెడ్డి ఆసిఫ్ కు మెడల్, సర్టిఫికెట్ అందించారు. యూనివర్సిటీ స్థాయి కరాటే టోర్నమెంటులో సెకండ్ ప్రైజ్ గెలుచుకున్న తమ విద్యార్థి ఆసిఫ్‌ను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ జి.ఉమా మహేశ్వర్, ప్రిన్సిపాల్ ఎం మాణిక్యం, అధ్యాపకులు అభి నందించారు.

సత్యమే విజయం సాధించింది

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయు డు విష యంలో కొద్దిగా ఆలస్యమైనా సత్యమే విజయం సాధిం చిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నైపుణ్యాభివృద్ధి కేసులో రాష్ట్ర హైకోర్టు చంద్రబాబు నాయుడుకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ టిడిపికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపుతోనే చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని ఆయన ఆరోపించారు. ఈ కేసుల్లో చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని గాలి చలపతి నాయుడు అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఏనాడూ అవినీ తికి పాల్పడలేదన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారే తప్ప తన సొంత ఆస్తులు పెంచుకోవాలని ఆయన ఏనాడూ ఆరాట పడలేదన్నారు. అందుకే ఆయనకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోం దన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని గాలి చలపతినాయుడు విజ్ఞప్తి చేశారు.


చిట్టమూరు: సిల్క్ డెవలప్‌మెంట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబుకు భారీ రిలీఫ్ దొరకడంతో న్యాయం గెలిచిందని గూడూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి నాగార్జున (మహాజన సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు) ప్రజలకు స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయం గెలిచిందని, కార్యకర్తలు,తెలుగువారు గడిచిన 52 రోజులుగా ఎదురుచూస్తున్న ఆశలు ఫలించాయన్నారు. ఎటువంటి అవినీతి చేయకపోయినా కేవలం రాజకీయ కక్షతోనే 52 రోజుల పాటు జైలులో నిర్బంధిం చారన్నారు. 2024లో రాష్ట్రంలో టీడీపీ గెలుపు, గూడూరు లో పాశిం సునీల్ కుమార్ గెలుపు తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమణయ్య, సుబ్బయ్య, భూప య్యా ముత్యాలయ్య, వీరగయ్యా, పరుశురాం, నాగూర్ , స్థానికులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకి రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా వేణుగోపాలపురం గ్రామపంచాయతీలో గుడి దగ్గర ఆ పార్టీ నాయకులు టెంకాయలు కొట్టి 'జై చంద్రబాబు..' అని నినాదాలు చేశారు. పెద్ద ఎత్తున బాణా సంచాలు పేల్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కన్నయ్య నాయుడు, ఎంపీటీసీ మనోహర్ నాయుడు, బూత్ కన్వీనర్ మల్లికార్జున నాయుడు, మల్లీనాయుడు, మురళి నాయుడు, సింగల్ విండో చైర్మన్ మునిరజా నాయుడు, మాజీ సర్పంచ్ జయశంకర్ నాయుడు, వెంకటేష్ నాయుడు, మాజీ సర్పంచ్ ధనజయ నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు రాజేంద్ర నాయుడు, ప్రసాద్ నాయుడు, బత్తాసు నాయుడు, భాస్కర్ నాయుడు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను బడికి పంపాలి..

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : బడి ఈడు పిల్లలను పనిలో పెట్టుకోకూడదని, వారిని బడికి పంపాలని సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర పేర్కొన్నారు. బాల కార్మిక నిర్మూలన మాసోత్సవాలను సోమవారం ఆయన ప్రారంభించారు. న్యాయ విజ్ఞాన సదస్సు కోర్టు ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాలు లోపు పిల్లలను దుకాణాల్లో వ్యాపార సంస్థల్లో, కర్మాగారాల్లో వ్యవసాయ భూముల్లో, హోటళ్లు, రెస్టారెంట్స్ లో తదితర వాటిల్లో పనిలోకి తీసుకోకూడదని, బాలలను పనిలోకి పెట్టుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యాహక్కు చట్టం ప్రకారం పిల్లలు అందరికీ ప్రభుత్వం ఉచిత విద్యను అందిస్తోందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక అధికారి హేమచంద్రాచారి, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జానకి, అదనపు జూనియన్ సినిల్ జడ్జి గోపాలకృష్ణ, న్యాయవాదులు కే పురుషోత్తం, ఎం సంజీవి, గాలి సురేష్ నాయుడు పాల్గొన్నారు.

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం: నాని


కరపత్రాలు అందిస్తున్న టిడిపి నాయకులు పులివర్తి నాని

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): టిడిపితోనే అభివృద్ధి సాధ్యమని టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులి వర్తి నాని అన్నారు. సోమవారం మంగళం పరిధి లోని తిరు మల నగర్ గ్రామ పంచాయ తీలోని కోళ్ల ఫారాల్లో మీ ఇంటికి మీ పులివర్తి నాని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి మినీ మేనిఫెస్టోను స్థానికం గా నివాసం ఉంటున్న తమిళ ప్రజలకు తమిళ భాషలోనే నాని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ టిడిపి అధ్యక్షులు గోవింద రాజులు, కార్యదర్శి చెన్నరాయప్ప, ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ టిడిపి నాయకులు ఈశ్వరయ్య, గోపీనాథ్, భాస్కర్ రెడ్డి, మహేశ్వరి, అనసూయ, గంగాధరం, జ్యోతి కృష్ణ, రాధాకృష్ణ, జనార్ధన్, జనసేన నాయకులు సాయి పాల్గొన్నారు.

వివక్షతో లోను రాకుండా అడ్డుకున్నారు..!

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి- వెంకటగిరి: బాలాయపల్లి మండలం బాలాయపల్లి పంచాయతీ రామాపురం విలేజ్ లో ఝాన్సీ లక్ష్మీబాయి పొదుపు గ్రూపులో సభ్యురాలుగా ఉన్న మాతంగి సుబ్బమ్మ అనే దళిత మహిళకు అదే గ్రూపులో అగ్రకులానికి చెందిన గ్రూప్ లీడర్లు సభ్యులు 8 మంది కలిసి కుల వివక్షతో ఆమెకు లోను 80 వేల రూపాయలు రాని వ్వకుండా అడ్డుపడ్డారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. తనను గ్రూపు నుండి తొలగించాలని, లోను ఇచ్చినా అందరం గ్రూపు నుండి వైదొలగిపోతామని గ్రూపు సభ్యులు అగ్రకులస్తులు అంటున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. వివక్షతతో గ్రూపు సభ్యులందరితో పాటు తనకు లోను రానివ్వకుండా చేసిన అగ్రకులస్తులపై, వారిని సమర్థిస్తూ తమ మధ్య విరోధ భావాన్ని, ద్వేషాన్ని, అయిష్టతను ప్రోత్సహించిన బాలాయపల్లి ఏపిఎం శ్రీనివాసులుపై బాలాయపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాని తెలిపారు. ఇంతవరకు తనకు న్యాయం జరగలేదని తెలిపారు. కుల వివక్షకు పాల్పడుతున్న ఝాన్సీ లక్ష్మీబాయి గ్రూపు లీడర్లు, సభ్యులు పై, వారిని సమర్థిస్తూ విరోధాన్ని ప్రోత్సహించిన బాలాయపల్లి వెలుగు ఏపీఎం శ్రీనివాసులు పై చట్టపరమైన చర్యలు తీసుకున తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

కిషోర బాలికలకు అవగాహన

ప్రజాశక్తి -రేణిగుంట : కేంద్రీయ విద్యాలయం-2 లో బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ భారతి స్పష్టం చేశారు. సోమవారం రేణిగుంట సీఆర్ఎస్ వద్దగల కేంద్రీయ విద్యాలయం-2 లో పిఎంశ్రీ పథకం కింద మహిళ శిశు సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళ శిశు సంరక్షణ శాఖ సూపర్వైజర్ భారతి మాట్లాడుతూ బాలికలు యుక్త వయసులో వచ్చే మార్పులు బాల్యవివాహాల వల్ల అనర్ధాలు గురించి వివరించారు. వ్యక్తిగత శుభ్రత పోషణ, రుతు స్రావం తీసుకోవాల్సిన జాగ్రత్తలను బాలికలకు అర్ధమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లతమ్మ, రాజేశ్వరి, ప్రియాంక , రేవతి విద్యార్థినులు పాల్గొన్నారు.


ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: స్విమ్స్ వైరాలజీ విభాగంలో తాత్కాలిక కాంట్రాక్ట్ పద్ధతిలో ల్యాబ్ టెక్నీషియన్ పోస్ట్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రిజిస్ట్రార్ ప్రకటన తెలిపారు. అర్హత గలవారు ఈనెల 25వ తేదీ ఉదయం 9 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో, డైరెక్టర్ ఛాంబర్‌లో హాజరు కావాలని సూచించారు. వివరాలకు సిమ్స్ వెబ్సైట్ను సంప్రదించాలని కోరారు.

ఏడవ రోజుకు 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపాల్టీ పరిధిలో 7వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం సోమవారం ఏడవ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా ప్రతి ఇంటికీ క్షుణ్ణంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? తెలుసుకుంటూ ప్రతి అక్క చెల్లి అవ్వ తాతలను పలకరించుకుంటూ తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వ కర్త రాంకుమార్ రెడ్డి కార్యక్రమం సాగింది. ఆయన మట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలను నమ్ముకుని వారి అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఏకైక ప్రజా నాయకుడని తెలిపారు. వైసీపీ పాలనలో ప్రజలు క్షేమంగా ఉన్నారని ఇవి నచ్చని ప్రతిపక్షాలు బురదజల్లడాన్ని ప్రజలు గమనిస్తున్నారని, 2024 ఎలక్షన్ లో ప్రజలు వారికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మరో వార్డు కౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డి, యూత్ నాయకుడు తంగపేచిరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈవోను సత్కరించిన మున్సిపల్ కమిషనర్



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం నూతన ఈవోగా బాధ్యతలు స్వీకరించిన కేఎస్ రామారావును సోమవారం శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ఈవోగా బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సత్కరించారు. పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీకాళహస్తి అభివద్ధికి మున్సిపల్, దేవస్థానం విభాగాలు కలిసికట్టుగా పనిచేయాలని ఇరువురు ఆకాంక్షించారు. మున్సిపల్ సిబ్బంది నారాయణరెడ్డి, రవికాంత్, బి.బాలచందర్ పాల్గొన్నారు.